## భరోసా కల్పించిన తలసాని

**తనఖాలో ఉన్న పట్టాలు ఇప్పిస్తానని హామీ**



విక్టోరియాగంజ్‌లో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట్, అక్టోబర్ 8 : గత ప్రభుత్వాల హయాంలో పేదల గృహ నిర్మాణాలపై వచ్చిన 30 శాతం సబ్సిడీ కోసం తమ ఇండ్ల పట్టాలను బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు పొందిన పేదలకు న్యాయం చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బ్యాంకుల తనఖాలో ఉన్న పట్టాలను పేదలకు ఇప్పించే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇటువంటి బకాయిలను రద్దు చేసిందన్నారు. తనఖాలో ఉన్న ప్రతి పట్టాను బయటకు తెప్పించి ఇస్తానన్నారు. ఆదివారం రాంగోపాల్‌పేట్ విక్టోరియాగంజ్‌లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం వాంబే గృహాల మరమ్మతులకు తెలంగాణ ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. అధికారుల సర్వే అనంతరం వాంబే ఇళ్లకు మరమ్మతులు జరుగుతాయని తెలిపారు. బస్తీలో నిర్మించిన కమ్యూనిటీ హాలును వినియోగించుకోవాలని, స్థానిక మహిళలకు ఆసక్తి ఉంటే హాలులో కుట్లు, అల్లికల శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతామన్నారు. స్థానిక మహిళలు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్ల మరమ్మతులు, రహదారుల మధ్య ఉన్న ఇనుప స్తంభాలను సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున్ గౌడ్, అత్తెల్లి అరుణ గౌడ్‌లతో పాటు ఈఈ సుదర్శన్, జలమండలి సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏడీఈ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్**



ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, అక్టోబర్ 8 : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అన్నారు. ఆదివారం సాయంత్రం సీతాఫల్‌మండిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో ''కేసీఆర్ కా తోఫా'' పేరుతో సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు కానుకగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న కుట్టు మిషన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీతాఫల్‌మండి, బౌద్ధనగర్, అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక డివిజన్లకు చెందిన 200మంది ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జనార్దన్‌రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, శైలజ, సునిత, బీఆర్ఎస్ నాయకులు కిశోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, బాబా, కలీంబాయ్, గరికపాటి చంద్రశేఖర్, నవీన్‌గౌడ్, బెజ్జంకి రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వెంటే ముస్లిం, మైనార్టీలు

**50 ఏండ్లలో జరుగని అభివృద్ధి తొమ్మిదేండ్లలో చేశాం**

- మైనార్టీల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- హోంమంత్రి మహమూద్ అలీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- రోడామేస్త్రినగర్, నిజాంపేటలో ఈద్గా, ముస్లిం శ్మశానవాటికలకు శంకుస్థాపన
- నియోజకవర్గం ముస్లిం, మైనార్టీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం



బాచుపల్లిలో ఈద్గా, శ్మశాన వాటికకు శంకుస్థాపన చేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల, అక్టోబర్ 8 : ముస్లిం మైనార్టీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వారంతా బీఆర్ఎస్ వెంటే ఉంటారని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. ఆదివారం చింతల్ డివిజన్ పరిధి రోడామేస్త్రినగర్-ఎ లో నూతనంగా నిర్మించనున్న ఈద్గా, ముస్లిం శ్మశాన వాటిక నిర్మాణ పనులకు, బాచుపల్లిలో ఈద్గా, ముస్లిం శ్మశాన వాటిక నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. శ్మశాన వాటికలో మొక్కలు నాటిన అనంతరం గాజులరామారంలోని మహరాజ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముస్లిం, మైనార్టీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత పాలకులు ముస్లిం మైనార్టీలను ఓటర్లుగా మాత్రమే చూసే వారని, సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత పేద ముస్లిం ఆడ బిడ్డల వివాహానికి షాదీముబాకర్ పథకం ద్వారా రూ.1,00116 అందజేస్తున్నారని చెప్పారు. మౌజం, ఇమామ్‌లకు ప్రతి నెల వేతనాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. నిరుపేద ముస్లిం కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా బట్టలను పంపిణీ చేస్తుందన్నారు. పేద ముస్లిం విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి మీద రూ.లక్షా 25వేలు ఖర్చు చేస్తుందని తెలిపారు. పోలీస్ శాఖలో 33శాతం మహిళా రిజర్వేషన్ల కోటను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధి సంక్షేమ పథకాలను తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్, కమిషనర్ రామకృష్ణరావు, కార్పొరేటర్లు బాలాజీనాయక్, ముస్లిం, మైనార్టీ నాయకులు మహమ్మద్ మక్సూద్ అలీ, డాక్టర్ హుస్సేన్, మీర్జా రశీద్‌బేగ్, యూసుఫ్, అబ్దుల్ ఖాదర్, ఫిరోజ్, సిద్దిక్, కో అప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, ఖలీల్ అహ్మద్, నబి షర్ఫితో పాటు బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌లు మాటలకే పరిమితం

- సీఎం కేసీఆర్ సారధ్యంలో.. అనూహ్య ప్రగతి సాధించాం
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి చామకూర మల్లారెడ్డి



ఉద్దెమర్రి గ్రామంలో పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

శామీర్‌పేట, అక్టోబర్ 8 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మాటలు చెప్పడం తప్పితే.. చేసేదేమి లేదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందని, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏం చేస్తున్నదో ప్రజలు గమనించాలని చెప్పారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో తొమ్మిదేండ్లలో రాష్ట్రం అనూహ్య ప్రగతి సాధించిందని తెలిపారు. ఆదివారం ఆయన మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్, ఉద్దెమర్రి గ్రామాల్లో పల్లె దవాఖానలను, కేశ్వాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. తూంకుంట మున్సిపాలిటీ 4వ వార్డులో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. 3వ వార్డులో సొంత నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం అంతాయపల్లిలో ఎల్లాపి ఎల్లపు ఆత్మగౌరవ గౌరవ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ అడగకుండానే ప్రజల అవసరాలు తెలుసుకొని, అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశారన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న పల్లెలు, పట్టణాలు నేడు పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. మెరుగైన పారిశ్రామిక విధానం, అత్యంత భద్రతా ప్రమాణాలను అమలు చేయడంతో ప్రపంచ శ్రేణి సంస్థలు భారీగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయన్నారు. దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తున్నదని తెలిపారు.

### బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎప్పుడైనా పని చేశాయా..?

బీజేపీ, కాంగ్రెస్ మాటలు చెప్పడం తప్పించి, ఎప్పుడైనా పనిచేశారా అని ప్రశ్నించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయలేని కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వస్తే ఏమో చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, మూడుచింతపల్లి ఎంపీపీ హారికామురళీగౌడ్, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్ యాదవ్, నాలిక యాదగిరి, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో 26,91,167 ఓటర్లు

- పెరిగిన ఓటర్లు 1,01,022
- కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా ఏడు లక్షలకు చేరువలో..

మేడ్చల్, అక్టోబర్8(నమస్తే తెలంగాణ) : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి నియోజకవర్గాలు ఉండగా ఇటీవల విడుదల చేసిన తుది ఓటరు జాబితాలో 1,01,022 ఓట్ల సంఖ్య పెరిగింది. జిల్లా ప్రకటించిన తుది జాబితాలో 26,91,167 ఓటర్లు ఉన్నారు.

### జిల్లాలో నియోజకవర్గాల వారీగా పెరిగిన ఓటర్లు...

| నియోజకవర్గం | పోలింగ్‌స్టేషన్లు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం ఓటర్లు | పెరిగిన ఓటర్లు |
|---|---|---|---|---|---|---|
| మేడ్చల్ | 580 | 3,06,854 | 2,88,486 | 42 | 5,95,382 | 27,671 |
| మల్కాజిగిరి | 411 | 2,36,804 | 2,32,009 | 09 | 4,68,882 | 17,623 |
| కుత్బుల్లాపూర్ | 582 | 3,51,307 | 3,17,793 | 153 | 6,69,253 | 29,705 |
| కూకట్‌పల్లి | 417 | 2,34,575 | 2,12,828 | 120 | 4,47,523 | 14,713 |
| ఉప్పల్ | 407 | 2,65,493 | 2,44,657 | 37 | 5,10,187 | 11,310 |

### వయస్సుల వారీగా ఓటర్ల వివరాలు

| | |
|---|---|
| 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు - | 41,717 |
| 20 నుంచి 29 సంవత్సరాల వయస్సు - | 4,43,403 |
| 30 నుంచి 39 సంవత్సరాల వయస్సు - | 8,05,680 |
| 40 నుంచి 49 సంవత్సరాల వయస్సు - | 6,45,334 |
| 50 నుంచి 59 సంవత్సరాల వయస్సు - | 3,89,579 |
| 60 నుంచి 69 సంవత్సరాల వయస్సు - | 2,22,554 |
| 70 నుంచి 79 సంవత్సరాల వయస్సు - | 1,10,022 |
| 80 సంవత్సరాల వయస్సు - | 32,880 |